

నౌకా దళ దినోత్సవం

నెల్లూరు : 10వ ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సిసి లెఫ్టినెంట్ కమాండింగ్ ఆఫీసర్ వినయ్ రామచంద్రన్ ఆదేశాల మేరకు వాత్సల్య బాలబాలికల అనాధ శరణాలయంలో ముందస్తుగా 52వ భారత నౌకా దళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కెవిఆర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో ఎన్ సి సి సెకండ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు మాట్లాడారు. భారత్, పాక్ నడుమ 1971లో యుద్ధం జరిగిందని, ఆ యుద్ధంలో భారత్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 4న భారత సైన్యానికి లొంగిపోయిందని అప్పటి నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెకండ్ ఆఫీసర్ సివి నాగరాజు మాట్లాడారు.ఎన్‌సిసి సూపరి ంటెండెంట్ ముకుంద సాగర్, పి ఐ స్టాఫ్ శివ ప్రసాద్, వెంకటేష్ రాథోడ్, కె ఎన్. ఆర్ హై స్కూల్, వెంగళరావు నగర్ మునిసిపల్ హైస్కూల్, వివేకానంద డిగ్రీ కళాశాల ఎన్‌సిసి క్యాడేట్లు ఉన్నారు.

'మిచాంగ్' ప్రతాపం..!

బంగాళాఖాతంలోని ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా మారింది. నెల్లూరు సమీపంలో తుపాన్ తీరం దాటుతుందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. శనివారం రాత్రి నుంచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమ యమ య్యాయి. కలెక్టర్ ఎం హరినారాయణన్ సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో పర్యటించారు .మున్సిపల్ అధికారులు నెల్లూరు నగరంలో సహాయ చర్యలు చేపట్టారు. వర్షాలు మరో రెండు రోజులు ఉండనున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. మూడు ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు జిల్లాకు చేరాయి. వర్షాల నేపథ్యంలో నేడు కలెక్టర్ సెలవు ప్రకటించారు.

- ◆జిల్లాలో భారీ వర్షాలు
- ◆నెల్లూరులో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ◆మూడు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు రాక
- ◆తీర ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్‌పి పర్యటన
- ◆మరో మూడు రోజులు భారీ వర్షాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మిచాంగ్ తుపాన్ జిల్లాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అల్పపీడనం కారణంగా జిల్లాలోని 18 మండలాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం నుంచి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కోవూరు, నెల్లూరు, నెల్లూరు రూరల్, వెంకటాచలం, టిపి గూడూరు, ఇందుకూరుపేట, ముత్తుకూరు తదితర 18 మండలాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయం నుంచి నెల్లూరు నగరంలో ఎడతెరపిలేని వర్షం కురుస్తోంది. నెల్లూరు నగరంలోని ముత్తుకూరు గేటు, మాగుంట లే అవుట్, ఆత్మకూరు బస్టాండు తదితర ప్రాంతాల్లోని అండర్ బ్రిడ్జిలు నీటమునిగాయి. ట్రంక్ రోడ్డు, బొల్లినేని సెంటర్, గాంధీబొమ్మ, కలెక్టరేట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. డ్రెయినేజీ రోడ్లపైకి వచ్చింది. వైఎస్ఆర్ నగర్, ఎన్‌టిఆర్ నగర్, పడారుపల్లి, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు తదితర ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. సామాన్లు నీటమునిగాయి. మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు ఆయా ప్రాంతాల్లో పర్యటించి నీరు సాఫీగా వెళ్లేందుకు జెసిబిలత కాలువల్లో పూడిక తీయించారు. కలెక్టర్ ఎం హరి నారాయణన్ సముద్ర తీర ప్రాం తంలోని అల్లూరు మండలం, ఇస్కపల్లి వద్ద మత్స్యకారులతో మాట్లాడారు. తుపాన్ కారణంగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని సూచించారు. తుపాన్ నేపథ్యంలో కలెక్టర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని,లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాలు ఉండటంతో ఇరిగేషన్ కాలువులు, చెరువుల వద్ద అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన నిత్యా వసరాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలతోపాటు అందరు అధికారులను సమన్వయంతో పనిచేయాలన్నారు. తుపాన్ నేపథ్యంలో కావలికి ఒక ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం, నెల్లూరు నగరానికి రెండు ఎన్‌టిఆర్‌ఎఫ్ బృందాలు వచ్చాయన్నారు. ప్రజలకు ఎలాంటి అవసరమున్నా కలెక్టరేట్‌లోని తుపాన్ కంట్రోల్ సెంటర్ నెంబర్ 1077కు ఫోన్ చేయాలన్నారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనవసరంగా బయటకు రావొద్దని సూచించారు.

నెల్లూరులోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద అండర్ బ్రిడ్జి వద్ద నిలిచిన వర్షపునీరు

తీరప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

తీరప్రాంత గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తున్న ఎస్‌పి

'మిచాంగ్'ను ఎదుర్కొంటాం : కమిషనర్

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

జిల్లాలో ఈనెల 6వ తేదీ వరకూ మిచాంగ్ తుపాన్‌ను హెచ్చరిక ఉన్న నేపథ్యంలో ఈ విపత్తును ఎదుర్కొనేందుకు నెల్లూరు నగరపాలక సంస్థ యంత్రాంగం సిద్ధంగా ఉందని కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు. వర్షపు నీటి ముంపు ఉన్న గాంధీ గిరిజన కాలనీ, మాగుంట లేఔట్, బి.వి. నగర్, మినీ బైపాస్ రోడ్, జి.యన్.టి. రోడ్, వేదయపాలెం, కొండయపాలెం రామమూర్తి నగర్, తదితర ప్రాంతాలు ఆయన ఆదివారం పర్యటించారు. సదరు ప్రాంతాలలో వర్షపు నీటి పారుదల కొరకు అడ్డులను తొలగించుటకు జే.సి.బీ. లు ఆయిల్ ఇంజన్ లను ఏర్పాటు చేయించారు.గాంధీ గిరిజన కాలనీ మరియు సి.ఆర్.పి. డొంక ఇతర ప్రాంతాలలో వర్షపు నీటి వలన ఇబ్బంది పడుచున్న కుటుంబాలకు ఆహారం మరియు ఇతర సదుపాయాలు ఏర్పాటు చెయ్యాల్సిందిగా మరియు అవసరమైన చోట బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాల్సిందిగా సంబందిత అధికారులను ఆదేశించారు.

కాలనీల్లో పర్యటిస్తున్న కమిషనర్

అధికారులకు సూచనలు చేస్తున్న ఆర్‌టిఒ

అనవసర ప్రయాణాలు చేయొద్దు : ఆర్‌టిఒ

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో అనవసరమైన ప్రయాణాలు చేయరాదని ముఖ్యంగా ఆటోలలో తమ ప్రయాణాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకొని ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని ఉప రవాణా కమిషనర్ చందర్ తెలిపారు. నెల్లూరు ఆర్‌టిఒ కార్యాలయంలో ఆదివారం వివిధ డివిజన్ల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాల యంలో ప్రయాణికులు వారి వ్యక్తిగత వాహనాలే కాకుండా ఇతరత్రా రవాణా వాహనాల్లో కూడా అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రయాణించరాదన్నారు. ట్రావెల్స్ యజమానులతో అందరితో చరవాణి ద్వారా సంప్రదించారు. ప్రమాదకర వాగులున్న రహదారుల్లో జాగ్రత్త వహించి ప్రయాణం చేయాలన్నారు.కావలి ప్రాంతీయ రవాణా శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, కందుకూరు యూనిట్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, ఆత్మకూరు యూనిట్ ఆఫీసర్ రాములలకు సూచనలు చేశారు.

కందుకూరు : మిచాంగ్ తుపాన్ తీవ్రత జిల్లాపై అధికంగా ఉన్న నేపథ్యంలో అనవసరమైన ప్రయాణాలు చేయరాదని, ముఖ్యంగా ఆటోలలో తమ ప్రయాణాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకొని ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి ఎస్‌కె ఎండి రఫీ తెలిపారు. ప్రయాణికులు వారి వ్యక్తిగత వాహనాలే కాకుండా ఇతరత్రా రవాణా వాహనాల్లో కూడా అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రయాణించరాదని ,ప్రమాద పరిస్థితి తెచ్చుకో రాదని విజ్ఞప్తి చేశారు.

ఓటరు జాబితా పరిశీలనలో భాగంగా బిఎల్‌ఒలతో మాట్లాడుతున్న ఇంటూరి

ఓటరు జాబితా పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : ఎన్నికల సంఘం ఆదేశాలతో ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమంలో భాగంగా రెండో రోజు గుడ్లూరులోని పోలింగ్ బూత్‌ల వద్ద బిఎల్‌ఒలతో కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. జాబితాలో ఉన్న సమస్యలను వివరించారు. జోరువానలో తిరుగుతూ ఓటరు జాబితా విషయంలో అప్రమత్తంగా ఉండాలని స్థానిక నేతలకు పలు సూచనలు చేశారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మొదటి విడతలో భాగంగా రూ. 5 కోట్లతో అమ్మవారి జీర్ణోదరణ కార్యక్రమం జరిగింది. అనివేటి మండప నిర్మాణం పనులు వేగవంతంగా జరుగు తున్నాయి. మండప నిర్మాణానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఆదివారం దామా వెంకటేశ్వర్లు భార్య రమాదేవి రూ 50 116లు విరాళాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. వెంకటరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకి అభినందనలు తెలిపారు.


విరాళం అందజేస్తున్న దామా వెంకటేశ్వర్లు


సిఎం సహాయ నిధి చెక్కు అందజేస్తున్న జెడ్‌పిటిసి ప్రతినిధి శ్రీనివాసులు

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పనలో భాగంగా సింగరపాలెం గ్రామానికి చెందిన చాగం రమణయ్య కుటుంబానికి సిఎం సహాయ నిధి ద్వారా రూ, 1,20,000, శ్రీరంగ రాజపురం గ్రామానికి చెందిన పూనూరు ప్రభాకర్ రెడ్డికి రూ.80,000 చెక్కులను జడ్పిటిసి ప్రతినిధి తొట్టెంపూడి శ్రీనివాసులు లబ్ధిదారులకు ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో అందించారు. తొట్టెంపూడి శ్రీనివాసులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన పేదలు అనారోగ్యం భారిన పడటంతో వైద్య ఖర్చులు నిమిత్తం సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవటంతో సిఎం జగన్మోహన్ రెడ్డి ఆర్థిక సాయాన్ని మంజూరు చేశారన్నారు. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తీరప్రాంత గ్రామాల్లో అప్రమత్తం..!

ఉలవపాడు మండలంలోని తీర ప్రాంత గ్రామాల్లో పర్యటిస్తున్న సబ్ కలెక్టర్

తోటపల్లి గూడూరు మండలంలో..

ప్రజాశక్తి-ఉలవపాడు

మిచాంగ్ తుఫాన్ తీవ్ర రూపం దాల్చి తీరం దాటే సమయంలో భారీ వర్షాలు కురుస్తాయని, లోతట్టు కాలనీ ప్రజలను పునారావస కేంద్రాల తరలించాలని కందుకూరు సబ్ కలెక్టర్ శోభికా పేర్కొన్నారు. ఆదివారం ఉలవపాడు మండలంలోని లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. కరేడు పంచాయతీలోని అలాగాయపాలెం తీర ప్రాంతాల్లోని తుపాన్ పునరావస కేంద్రాలను గిరిజన సంఘాలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. తిరుపతి రెడ్డి గుంట, వరదా యమ్మ కాలనీ గిరిజన సంఘాలను ఆమె సందర్శించి భారీ వర్షాల వల్ల గుడిసెలలో పూర్తిస్థాయిలో నీట మునిగే ప్రమాదాలు ఉన్నాయని వీరికి పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశించారు. తహశీల్దార్ బ్రహ్మయ్య ,కందుకూరు సిఐ ఎస్.కె హాఫీజ్ భాష, స్థానిక ఎస్సై బాజీ రాంరెడ్డి, సర్వే శ్రీనివాసరావు, గుడ్లూరు ఆర్డబ్ల్యుఎస్ఐ రాజశేఖర్, ఉలవపాడు గ్రామ కార్యదర్శి బి విజయమ్మ ,ఉలవపాడు, కరేడు, మన్నేటికోట విఆర్‌ఓలు హరిబాబు, పద్మ జా ,శాంతి ప్రియ, రామ్మోహన్ రావు, జయలక్ష్మి ఉన్నారు.

తోటపల్లిగూడూరు :మిచాంగ్ తుఫాన్ తీవ్రత నేపథ్యం లో మండలం లోని సముద్ర తీర ప్రాంత మత్స్యకార గ్రామాల్లో ఆదివారం అధికారులు పర్యటించారు. స్పెషల్ ఆఫీసర్ చేజర్ల శ్రీనివాసులు, తహశీల్దార్ లావణ్య, ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి, ఆర్ డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఇంజినీర్ నాగరాజు పర్యటించి తుపాన్ తీవ్రతపై సమీక్షిం చారు. కోడూరు సచివాలయంలో వివిధ శాఖల సిబ్బందిని అప్రమత్తం చేశారు. తుపాన్‌ను ఎదుర్కొనేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామ,ఇ ఆం దోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజలకు భరోసానిచ్చారు. వారి వెంట పంచా యతీ కార్యదర్శి శ్రీనివాసులు, వీఆర్వో లక్ష్మయ్య, జూనియర్ సహాయకులు రవిచంద్ర, కోడూరు బిట్ వన్ పంచాయతీ సభ్యులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

రబ్బరు బోట్లు సిద్ధం

ప్రజాశక్తి -నెల్లూరు : తుఫాను కారణంగా జలదిగ్బంధనంలో చిక్కుకున్న బాధితులను సురక్షణమైన ప్రాంతాలకు తరలించేందుకు రెండు రబ్బరు బోట్లను సిద్ధం చేసినట్లు ఆంధ్రప్రదేశ్ విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖాధికారి వి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని అగ్నిమాపక కేంద్రాలల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రతి స్టేషన్‌లో రెస్క్యూ ఎక్యూప్‌మెంట్, రెస్క్యూ బోటులు, ఫవర్‌సాలు సిద్ధం చేసు కోవాలన్నారు. ముఖ్యంగా గజఈతగాళ్లు 24 గంటలు అందుబాటులో ఉండాలని సూచిం చారు. జిల్లా ప్రజలకు సేవలు చేసేందుకు అనుకూలంగా 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని, టోల్‌ఫ్రీ ఫోన్ నెంబరు 101, 08612 331051ఏర్పాటు చేశామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఏడిఎఫ్ఒ నెంబరు 9963734 284, డిఎఫ్ఒ నెంబరు 9949991066 నెంబర్లకు సమాచారం అందజేయాలన్నారు.



రేవంత్‌రెడ్డికి 'చల్లా' అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం మాజీ అధ్యక్షులు, టిడిపి నేత చల్లా శ్రీనివాసరావు ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని టిపిసిసి అధ్యక్షులు, రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయన తన అను చరులతో రేవంత్ ఇంటికి చేరుకుని పుష్ప గుచ్చం ఇచ్చి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. గతంలో రేవంత్ రెడ్డి టిడిపిలో ఉన్నప్పటి నుంచి చల్లా శ్రీనివాసరావుకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం తెలంగాణ ఎన్నికల ఫలితాలు రావడం, కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు రావడంతో రేవంత్ రెడ్డిని,చల్లా శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు

రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు

తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి టీమ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా ఏర్పడే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేసి ప్రజల మన్నలను పొందాలని ఆకాంక్షించారు.

తెలంగాణలో కాంగ్రెస్ విజయానికి కారణమైన రేవంత్ రెడ్డికి టిడిపి ముస్లిం మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ఇది ప్రజా విజయమన్నారు.

రేవంత్ రెడ్డికి అభినందనలు తెలుపుతున్న చల్లా శ్రీనివాసరావు

కాలనీలో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు

పంట కాలువలో పూడిక తొలగించాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక గుర్రాల మడుగు సంఘం తూర్పు వైపు ఉన్న పంట కాలువ వర్షపు నీటితో నిండిపోతుందని, దీంతో సమీప ప్రాంతంలోని పేదల ఇళు మునిగిపోయే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి ఈ కాలువలో పూడికను తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని 16వ డివిజన్ సిపిఎం కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. వర్షాల నేపథ్యంలో ఆదివారం 16 డివిజన్‌లో పర్యటిస్తూ స్థానిక ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు, గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో ప్రజల సమస్యల అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుర్రాల మడుగు సంఘం తూర్పు వైపు ఉన్నటువంటి పంట కాలువ పూడిక తీయాలన్నారు. సర్వేపల్లి కాలువ ప్రైవేట్ మెంట్ గోడ మధ్యలో గుంటలను గ్రావెల్ తో పూర్చాలని సైడ్ కాలువలు నిర్మించాలని ముత్తుకూరు రోడ్ సెంటర్లో పెరిగిన ట్రాఫిక్ అనుగుణంగా సర్వేపల్లి కాలువపై అదనంగా బ్రిడ్జ్ నిర్మించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.తుఫాను ప్రభావంతో కురుస్తున్నటువంటి వర్షాలు వల్ల ఇళ్లల్లోకి నీరు వచ్చి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని ఈనెల 5వ తేదీన గుర్రాలు మడుగు సంఘం ప్రాంతంలో సామూహిక ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. జయప్రదం చేయాలని కోరారు. చందేటి మని. శేషు వెంకటేష్ ఉన్నారు.

ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలి : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు : ఈనెల 2,3 తేదీల్లో జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల పరిశీలన, నమోదు కార్యక్రమాన్ని తుఫాను కారణంగా తిరిగి నిర్వహించాలని కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం హరి నారాయణన్ కు, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్లకు లేఖరాసినట్లు నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ - 2024 లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించాల్సి ఉందనాన్రు. జిల్లాల్లో మిచాంగ్ తుఫాను కారణంగా గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు ఎన్నికల కమిషన్ కల్పించిన ఈ అవకాశాన్ని ఎక్కువ మంది వినియోగించుకోలేక పోయా రన్నారు. ఈ సమస్యను ఎన్నికల కమిషన్ దష్టికి తీసుకెళ్ళి ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని డిసెంబర్ 7 వ తేదీ తర్వాత మరోసారి కార్యక్రమాన్ని రెండు రోజులు నిర్వహించాలని కోరారు.

సిఐటియు నాయకులు మస్తానయ్యకు మాతృవియోగం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలోని పేడూరుకు చెందిన సిఐటియు కార్మికుడు మొండెం మస్తానయ్యకు మాత వియోగం కలిగింది. పడుగుపాడు రైల్వే గూడ్స్ షెడ్ ముఠా వర్కర్ మస్తానయ్య తల్లి సుబ్బమ్మ (75) ఈ నెల 2న అనారోగ్యంతో మృతిచెందారు. సుబ్బమ్మ భౌతిక ఖాయాన్ని మండల సిఐటియు కార్యదర్శి మారుబొయిన రాజా, సిపిఎం పేడూరు శాఖ కార్యదర్శి ఈపూరు లక్ష్మ య్య, శాఖ సభ్యులు సందర్శించి సుబ్బమ్మ భౌతికఖాయానికి పూల మాలవేసి నివాళి అర్పించారు. పడుగుపాడు రైల్వే గూడ్స్ షెడ్ ముఠా వర్కర్స్ ప రుచూరి వేణు, కె. వెంకటరత్నం, కుడుమల మ ధు ,జానా ప్రసాద్, కె. సుజన్ కుమార్ ఉన్నారు.

సుబ్బమ్మ భౌతిక ఖాయం వద్ద నివా ళులు అర్పిస్తున్న దశ్యం

సెలవులోనూ స్కూల్స్ నిర్వహణ

- చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి - కావలి రూరల్ : కావలిలో ప్రయివేటు కార్పొరేటు స్కూలు యాజమాన్యాలు ఆదివారం అని కూడా చూడకుండా విద్యార్థులకు బలవంతంగా క్లాసులు నిర్వహించడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సంబంధిత స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా తుపాన్ కారణంగా రెండు రోజులు పాటు హాలిడే ప్రకటించారని, కానీ పట్టణంలోని పలు ప్రయివేటు స్కూల్స్ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులను బలవంతంగా స్కూళ్లకు రప్పించి క్లాసులు నిర్వహించడం మంచిది కాదని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రయివేట్ స్కూళ్లకు వెళ్లి తరగతులను బహిష్కరించామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షుడు అజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ కావలి కార్యదర్శి సూర్య, వర్షిత్, సాయి, వినీల్ కుమార్, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్లపడియలో 'కాకర్ల' వైద్య సేవలు

ప్రజాశక్తి-ఉదయగిరి : కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథంతో 141 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆదివారం మండల పరిధిలోని ఆర్లపడియలో ప్రభుత్వ హైస్కూల్ వద్ద 194వ రోజు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఎన్‌టిఆర్ సంజీవని ఆరోగ్య రథంతో అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 141 మందిని డాక్టర్లు వివిధ ఆరోగ్య సమస్యలు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం టిడిపి నాయకులు ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ వైద్య శిబిరాన్ని సందర్శించి అందిస్తున్న వైద్యసేవలను గ్రామస్తుల నుండి ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాల్యాద్రి, తలపురెడ్డి పిచ్చిరెడ్డి, ముట్టుకుంద కృష్ణారెడ్డి, తోగురు బాల, గూడపుశెట్టి మాల కొండయ్య, తోగరు అంకయ్య, శేషం యేసయ్య, గోపి మల్లికార్జున, కుక్కపల్లి నరసింహ నాయుడు, దుద్దికూరి రవనయ్య, మూలే కొండారెడ్డి, ట్రస్టు సభ్యులు కిరణ్, హరీష్ యాదవ్ పాల్గొన్నారు.

పాలస్తీనాపై దాడిని ప్రధాని ఖండించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పాలస్తీనాపై ఇజ్రాయిలు చేస్తున్న దాడిని ప్రధాని మోడీ ఖండించకపోవడం అత్యంత దారుణమని సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవనంలోని (సిపిఎం కార్యాలయంలో) పాలస్తీనా – ఇజ్రాయిల్ సమస్యలు స్టడీ సర్కిల్ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జి.వి.శివప్రసాద్, మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, జెవివి నాయకులు హరికృష్ణ, సిపిఎం నాయకులు ఆశ్ హజరత్తయ్య, మహేష్, జిలాని, సాలార్జున్, మహబూబ్ బాషా, రమణయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు భాదర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

కాపుల ఐక్యత చాటుదాం..

ప్రజాశక్తి-కావలి : పార్టీలకతీతంగా కాపుల ఐక్యత, సత్తా చాటుదామని కావలి కాపు నేతలు కాపులకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని దేవరకొండ శ్రీను వాటర్ ప్లాంట్ వద్ద పలిజకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 17వ తేదీ ఆదివారం పెంకుల ఫ్యాక్టరీ సమీపంలోని కళ్యాణ మండపంలో కాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేవరకొండ శ్రీను, నమ్మెన వెంకట సుబ్బయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సాదు శ్రీధర్, పాలడుగు వెంకటేశ్వర్లు, మలిశెట్టి రవికుమార్, తోకల వెంకటేశ్వర రావు, అలవాల హరిబాబు, గోపిశెట్టి శ్రీనివాసులు నాయుడు, పోలంపు హరికృష్ణ, బండారు మహేష్ నాయుడు, కే. రామకృష్ణ, అలహరి హేమంత్, ఏకాంబరం సురేష్, పొన్నేపల్లి సారథి, బెల్లంకొండ వేణుగోపాల్, అలవాల నరసింహారావు, శానం కృష్ణ, వై.ప్రభాకర్, చెరుకు ప్రభాకర్, క.భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

గృహోపకరణాలు దగ్ధం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పట్టణంలోని సిండికేట్ బ్యాంక్ వీధిలోని ఓ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధమైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు మంటలను ఆర్పేశారు. వివరాల మేరకు.. ఇంటిలో బాడుగకు నివసిస్తున్న నరసయ్య పాలు అమ్ముకుంటు బయటకు వెళ్లిన తర్వాత ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో ఇంట్లోని గృహోపకరణాలు పూర్తి గా దగ్ధమయ్యాయి. ఘటన స్థలాన్ని కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, రెవెన్యూ అధికా రులు పరిశీలించారు. ఇంట్లో వస్తువులు, నగదు అగ్నికి ఆహుతి అయ్యాయని ఇంట్లో బాడుగకు నివసిస్తున్న నరసయ్య వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : రెసిడెన్షియల్ పాఠశాలలు హాస్టల్లో ఉండే విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సాన శ్రీనివాసులు రెడ్డి , ఎంఇఒ-1 షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. ఆదివారం వారు గురుకుల రెసిడెన్షియల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుసగా మూడు రోజులు నెల్లూరు జిల్లాలో మిచాంగ్ తుపాను ప్రభావంతో ఎపిఆర్ఎస్ గండిపాలెం గురుకుల పాఠశాలను సందర్శించి భోజనశాల, మరుగుదొడ్లు, తరగతి గదులు, సమావేశ గదులను పరిశీలించి మరమ్మతుల్లో ఉన్న మధ్యాహ్న భోజనశాల, టాయిలెట్స్‌లో విద్యార్థులను వెళ్లకుండా కంచె లేదా ఇతర ఏర్పాటు చేయాలన్నారు. భోజనాల మరమ్మతు దశలో ఉండటంతో విద్యార్థులకు భోజనం మీటింగ్ హాల్ లేదా ఇతర గదుల్లో ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు బయటికి ఎక్కడికి వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్‌కు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పరాజ్, వీఆర్ఓ బిల్లుపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

వికలాంగులకు అండగా నిలవాలి

ప్రజాశక్తి-కావలి : వికలాంగ సోదరులకు అండగా నిలవాలని ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాఘురు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ దివ్యాంగ దినోత్సవం పాతూరు లక్ష్మి ఫిజియో తెరపీ సెంటర్ లోని సత్యం దివ్యాంగ సేవా కేంద్రంలో నిర్వహించారు. ఆర్‌టిసి డిపో మేనేజర్ రాఘురు శ్రీనివాసులు, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, సత్యం జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ మంగళగిరి వేణుగోపాల్ రావు, చేవూరు భాస్కర్, నాగమణి, కుట్టుబోయిన వెంగలరావు, నరసింహ, శ్రీనివాసులు, వెంకట స్వామి, కృష్ణ, అమరావతి, ఈశ్వరమ్మ, మారుతీకుమార్, ఈశ్వర్, టి.సుబ్బారావు, కోటేశ్వరరావు, టి.శివ, యమ్.మాల్యాద్రి, యమ్. కరుణకుమార్, జి.ఈశ్వర్, యు.పొట్టయ్య, ఎ.మరియమ్మ, డి.శివ, షేక్ నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి తహశీల్దారు సూచనలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని విరువూరు, గొల్లపల్లి, పాపన్నగారి పల్లి తదితర పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం జరిగిన ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియను తహశీల్దార్ ఎస్.మల్లికార్జునరావు పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు. విఆర్ఒ ఆదినారాయణ, విఆర్ఎ తిరపతయ్య ఉన్నారు.

తడిచేత్తో విద్యుత్ పరికరాలను తాకొద్దు..

- ఎస్ఇ వి.విజయన్ సూచన

ప్రజాశక్తి-నెల్లూరు

మిచాంగ్ తుపాను కారణంగా జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షానికి తోడు గాలులు వీచే అవకాశాలు న్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో విద్యుత్ తీగలు తెగి పడిపోయే పరిస్థితి, స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరూ విద్యుత్ విషయాలలో ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో ఎస్ఇ వి.విజయన్ మాటల్లో..

ఇంటర్వ్యూ

ప్రశ్న. తుపాన్ కారణంగా ముందస్తు విద్యుత్ ప్రమాదాల నివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా విద్యుత్ స్థంబాలు నేలకొరినట్లు తెలుస్తుంది. ఆ సమస్యను పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు.?

జవాబు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా రూపాంతరం చెందింది. ఆ వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారడంతో జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దాంతోపాటు గాలులు సైతం వీస్తున్నాయి. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రజలందరూ విద్యుత్ విషయాలలో జాగ్రత్తలు పాటించాలని తడిచేత్తో విద్యుత్ పరికరాలను తాకొద్దని ఎక్కడైనా పోల్స్ పడినా, విద్యుత్ లైన్స్ తెగిపడినయని గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారికి తెలియజేయాలి. రైతులు ఎవరు తడిచేత్తో మోటార్ స్టార్టర్ ఆన్ చేయవద్దని తెలిపారు, తడిచేత్తో ఇంటిలో ఉన్న స్విచ్ బోర్డులను కూడా ముట్టుకోవద్దు. కలెక్టర్, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ల ఆదేశానుసారం జిల్లాలోని విద్యుత్ సిబ్బంది ప్రతిఒక్కరినీ నిర్దేశించిన హెడ్‌క్వార్టర్‌లోనే ఉండాలని ఆదేశాలు జారీ చేశాం. సిబ్బందికి సెలవులను రద్దు చేస్తూ వెంటనే విధుల్లోకి హాజరు కావాలని కోరాం.

ప్రశ్న. ఈ తుపాన్ కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినా, విద్యుత్తు స్థంభాలు నెలకు వరిగినా, ట్రాన్స్‌ఫార్మర్లు పడిపోయినా, చెట్లు విద్యుత్ తీగలపై పడిపోయినా, ఇటువంటి సమాచారం తెలిసినా వెంటనే సమస్యను పరిష్కరించేందుకు, సిబ్బంది విధులను పర్యవేక్షించేందుకు అధికారులను నియమించారా, వారి ఫోన్ నెంబర్లు ఏమైనా ఉన్నాయా..?

జవాబు. తుపాన్ హెచ్చరికలు నేపథ్యంలో కలెక్టర్, ఎపి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష్ రావు ఆదేశానుసారం జిల్లాలోని 7 విద్యుత్ డివిజన్లలో 7 కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశాం. ఈ కంట్రోల్ రూమ్స్‌లో సిబ్బందిని పర్యవేక్షించేందుకు ఏడుగురు నోడల్ ఆఫీసర్స్ ఏర్పాటు చేశాం. ఈ 7 కంట్రోల్ రూమ్స్ 24 గంటలు పనిచేస్తాయని ప్రతి కంట్రోల్ రూమ్‌లో ఇద్దరు జూనియర్ ఇంజనీర్స్ అందుబాటులో ఉంటారు. నెల్లూరు రూరల్ డివిజన్ నోడల్ అధికారిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిఇ-1 బద్దెపూడి జగదీష్ ఫోన్ నెంబరు 8919987020, నెల్లూరు టౌన్ డివిజన్ నోడల్ అధికారిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర ఫోన్ నెంబరు 9440817470లో అందుబాటులో ఉంటారు. కోవూరు డివిజన్ నోడల్ అధికారిగా ట్రాన్స్‌ఫార్మర్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నెల్లూరు మధు ఫోన్ నెంబరు 9440817471, ఆత్మకూరు డివిజన్ నోడల్ ఆఫీసర్‌గా ఆత్మకూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.జనార్ధన్ ఫోన్ నెంబరు 7901056806 ప్రజలకు అందుబాటులో ఉంటారు. కావలి డివిజన్ నోడల్ అధికారిగా ఎంఅండ్‌పి-1 విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.పరంధామయ్య ఫోన్ నెంబరు 7901056 437, గూడురు డివిజన్ పరిధిలో నోడల్ అధికారిగా డిపిఇ-2 విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.సుధాకర్ ఫోన్ నెంబరు 7901036852, నాయుడుపేట డివిజన్ నోడల్ అధికారిగా ఎంఅండ్‌పి-1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విభాగం అధికారి కె.రాఘవేంద్ర ఫోన్ నెంబరు సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నారు.

ప్రశ్న. ఈ తుపాను కారణంగా మొదటి రోజు విద్యుత్ శాఖకు ఎంత మేరకు నష్టం వాటిల్లింది. ఎన్ని పోల్స్ కింద పడిపోయాయి. ఎన్నింటిని పునరుద్దరించారు..?

జవాబు. తుపాన్ ప్రభావం దృష్ట్యా కోవూరు డివిజన్, నెల్లూరు రూరల్ డివిజన్, గూడూరు డివిజన్, నాయుడుపేట డివిజన్ ప్రాంతాల్లో విద్యుత్ శాఖకు నష్టం వాటిల్లింది. ఆదివారం జిల్లా వ్యాప్తంగా 33 కెవి పోల్స్ 8, 11 కెవి పోల్స్ 72, ఎల్.టి. పోల్స్ 98 దెబ్బతిన్నాయి. వాటిలో 33 కె.వి.పోల్స్‌ను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేశాం. అలాగే 11 కె.వి.పోల్స్ 49 ఇప్పటివరకు పునరద్ధీకరించాం, ఎల్.టి.పోల్స్ ఇప్పటి వరకు 50 పునరద్ధీకరించాం. మిగిలిన వాటిని సైతం పునరుద్దరీకరణ చేసేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు. ఇప్పటి వరకు విద్యుత్ శాఖకు దాదాపు రూ.35 లక్షల వరకు నష్టం చేకూరినట్లు ప్రాథమిక అంచనా. సిబ్బంది సహాయంతో నోడల్ ఆఫీసర్స్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పనులు పర్యవేక్షిస్తున్నారు.

వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరు జెట్టి శేషారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో ఆత్మకూరు జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని రామచంద్రారెడ్డి వైద్యశాల ఎమ్‌వి రమణయ్య పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని జూనియర్ కళాశాల నిర్వహించ బడుతున్న వైద్య శిబిరంలో డాక్టర్ ఎమ్‌వి రమణయ్య పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహించారు. ముందుగా ఈ వైద్య శిబిరాలలో సేవలు అందించిన రిటైర్డ్ లెక్చరర్ యువి కృష్ణారావు(72) ఇటీవల హఠాత్తుగా మరణించారు. వారు మరణించిన తర్వాత జరుగుతున్న వైద్యశిబిరంలో ఆత్మకూరు జనవిజ్ఞాన వేదిక మండల శాఖ డాక్టర్ ఎమ్‌వి రమణయ్య గుడిపాడు వాస్తవ్యులు అంకయ్యతో కలిసి ఎం.వి.కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి మృతి జన విజ్ఞాన వేదిక, వైద్య శిబిరం నిర్వహణకు తీరని లోటు అని విశ్రాంతి ఉపాధ్యాయులు జి.కామయ్య పేర్కొన్నారు. డాక్టర్ ఎమ్‌వి రమణయ్య మాట్లాడుతూ ఆత్మకూరు పరిసర ప్రాంతాల ప్రజలు సుగర్, బిపి వ్యాధిగ్రస్తులు ఈ శిబిరంలో పాల్గొని తక్కువ ఖర్చుతో వైద్యం పొందాలని వారు కోరారు. కార్యక్రమంలో వైద్య శిబిరంలో రక్త పరీక్షల నిర్వాహకుడు అపోలో క్లినికల్ లేబరేటరీ నిర్వాకుడు షేక్ సందాని జన విజ్ఞాన వేదిక నాయకులు లక్కు కృష్ణ ప్రసాద్, సాదిక్ హుస్సేన్, జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు మురళీకృష్ణ, హరికృష్ణ, ఒంటేరు మల్లికార్జున, యుటిఎఫ్ నాయకులు శివప్రసాద్, గంగాధర్, పెంచలయ్య, కళాశాల లెక్చరర్ రమణారెడ్డి, జెవివి యువ నాయకులు ఏటూరు ఆనంద్, షేక్ ఖదీర్, ఇలాహి, తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరపిలేని వర్షం

ప్రజాశక్తి-కావలి రూరల్ : బంగాళా ఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం కాస్త తీవ్ర తుపానుగా మారడంతో మండల పరిధిలోని సముద్ర తీర ప్రాంత గ్రామాలల్లో అల్లకల్లోలంగా ఉంది. ఎగిసిపడుతున్న అలల తాకిడికి సుమారు 45 అడుగుల మేర ముందుకు దూసుకు వచ్చిన సముద్రం తీరంలో దూసుకొస్తున్నాయి. మిచాంగ్ తుపాను ఎదుర్కొనేందుకు కావలి తీర ప్రాంతాల్లో అన్ని సహాయక ఏర్పాట్లపై అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మిచాంగ్ తుపాను ప్రభావంతో తుమ్మలపెంట సముద్రం కనుచుపుమేర. అలల ఉధృతితో ముందుకు వచ్చిన సముద్రం ఇప్పటికే మత్స్యకారులు వేటకు వేట నిషేధం ఉండడంతో ఎవరూ సముద్రంలోకి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. మరోవైపు మత్స్యకారుల పడవలను, వలలను, సురక్షిత ప్రాంతానికి చేర్చు కోవడంలో నిమగ్నమయ్యారు. కావలి మండలం పరిధి లోని పెదపట్టపు పాలెం, తుమ్మలపెంట సముద్రతీరాన్ని రూరల్ ఎస్ఐ సుమన్ తో కలిసి డిఎస్‌పి వెంకట రమణ పరిశీలించారు. అక్కడి మత్స్యకారులతో మరోవైపు తీర ప్రాంతమైన తుమ్మలపెంట, పెద్ద పట్టపు పాలెం గ్రామాల్లో సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నట్లు పంచాయతీ, సచివాల య, కార్యదర్శులు సిహెచ్ శ్యాం సుందర రావు, షైక్ సులేమాన తెలిపారు. తుపాను పెళ్లకు వద్ద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే సచివాలయాల వద్ద కూడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని పెన్నా నది తీరప్రాంత గ్రామమైన వీర్లగుడిపాడు గ్రామాన్ని తహశీల్దార్ నాగరాజు సందర్శించారు. తుపాన్ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు బ్యారేజీ వైపు రావొద్దనీ సూచించారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో సంగం మండలంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పలు ప్రాంతాల్లో ఈ భారీ వర్షాలు, ఉరుములులు కారణంగా 33/11 కేవీ విద్యుత్ వైర్లు తెగడమే విద్యుత్‌కు అంతరాయం కలిగింది. మండలంలోని పలు ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కోవూరు ట్రాన్స్‌కో డిఇ సతీష్, ఎఇలు, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన వర్షంలో సైతం మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపట్టారు. మండలంలోని పలు ప్రాంతాల్లో 4గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్ప డింది. ఎట్టకేలకు 6గంటల లోపు విద్యుత్ సర ఫరా ఇవ్వడంతో ట్రాన్స్‌కో వర్గాలు చేపట్టింది.

ప్రజాశక్తి-కోవూరు : ఆదివారం కోవూరు మండలం, వేగూరు, పోతిరెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు, అధికారులు సూచనలు తప్పక పాటించాలని తమను ఏర్పాటు చేసిన సురక్షిత ప్రాంతాలకు రావాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వీటికి సంబంధించి ఇప్పటికే పలు పాఠశాలల భవనాలు, కమ్యూనిటీ హాల్లు సిద్ధం చేసినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణయ్య, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులున్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంతో పాటు పలు గ్రామాలలో బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ద్రోని కారణంగా మిచాంగ్ తుపాను ప్రభావంతో ఆదివారం ఉదయం నుండి వర్షం కురుస్తుంది. ఇప్పటికే రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్ వ్యవసాయ పశు సంవర్ధక శాఖ తదితర అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేసింది. అధికారులు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నారు. వర్షంతో పాటు ఈదురు గాలులు చలిగాలులు తోడవడంతో వృద్ధులు చిన్నారులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కారణంగా ప్రజలు ఇంట్లకే పరిమితమయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మల్లికార్జున రావు మండలంలోని గొల్లపల్లి ఎస్టీ కాలనీ సమీపంలోని లోతట్టు ప్రాంతాన్ని సందర్శించి ప్రజలకు తుపాను ప్రభావం కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు సలహాలు అందజేశారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణ ప్రజలు తుపాన్ కారణంగా అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు ఆర్‌డిఒ ఎం.కె.మధుసూదన్ అన్నారు. ఆదివారం ఈ తుపాన్ కారణంగా ఆత్మకూరు పట్టణంలో పర్యటించారు. రెండు రోజులు పాటు జిల్లాలో భారీ తుపాన్ ప్రభావం ఉంటుందన్న వాతావరణ శాఖ సమాచారంతో లోతట్టు ప్రాంతాలలో, వర్షంతో ఇబ్బంది పడే ప్రాంతాలలో నివసించే వారిని అప్రమత్తం చేసేందుకు ఆత్మకూరు పట్టణంలోని మోడల్ ఎస్టి కాలనీ, సెంట్‌మేరీస్ స్కూల్ ఎదురుగా ఉన్న ఎస్టికాలనీ, వెంకట్రావుపల్లిలోని ఎస్టి కాలనీలను పరిశీలించి అక్కడ ప్రజలతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎఇ మన్మధరావు, మున్సిపల్ ఇన్‌ఛార్జి మేనేజర్ ఖాసీం, ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మిచాంగ్ తుపాన్ నేపథ్యంలో బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో మెప్మా పిడి రవీంద్ర మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ సుధీర్, ఎంపిడిఒ పెంచల శ్యామ్, నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. పలు శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉండి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇసుకపల్లి సముద్ర తీరప్రాంతంలో ఆదివారం కలెక్టర్ హరినారాయణ పర్యటించారు. అనంతరం ఐఎండి ద్వారా హెచ్చరికలు వస్తున్నాయని జాగ్రత్తలు పాటించాలన్నారు. శిరోపాలెం గ్రామంలో నివసిస్తున్న పేద ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ హరినారాయణ మాట్లాడుతూ నేడు రేపు కూడా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ మూడు రోజులు కూడా వర్షపాతం, ఈదురు గాలులు కూడా ఎక్కువగా ఉంటాయని ప్రజలందరూ కూడా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ యంత్రాంగం అంతా కూడా సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. తహశీల్దార్ చంద్రశేఖర్, ఆర్.ఐ. సుధీర్, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, బీద రమేష్, దర్శిగుంట వెంకయ్య, పాటి రంజిత్‌కుమార్, ఎంపిటిసి వాసు, జెడ్‌పిటిసి వేనమ్మ, కొండూరు శీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవడంతో డెల్టా ప్రాంతాలైన కోవూరు మండలంలో ఇటీవల కాలంలో పైరు వేసిన రైతులు పూర్తిగా ఇబ్బందులకు గురయ్యారు. వరినాట్లు వేసిన వందలాది ఎకరాలు ప్రస్తుతం పూర్తిగా నీట మునిగి ఉన్నాయి. కూలీలు ప్రాంతాల్లో మురుగు కాలువలు సైతం పొంగి ప్రవహించి వాహన చోదకులు ఇబ్బందులు పోసిన రైతుల బృందం అలా పడుతున్నారు.

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని 10 గ్రామాల్లో ఈ సీజన్‌కుగానూ 2700 ఎకరాల్లో వరినాట్లు వేశారు. ఎక్కువ భాగం బీపీటీ 5204 రకం కేఎన్ఎం 1635, ఆర్ఎన్ఆర్ 15048 రకాలు నారుమడుల దశలో ఎక్కువగా ఉన్నాయి. ఈ మేరకు ఆదివారం మండ వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు నీట మునిగిన నారుమడులు, వరినాట్లను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు నారాయణ, చైతన్య, రైతులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయానికి తాళం

ప్రజాశక్తి-అల్లూరు : ఎంపిడిఒ కార్యా లయం ఆదివారం ఉదయం 11 గంటలు అవుతున్నా గానీ కార్యాలయానికి తాళం వేసి ఉండ అవస్థాన్ని గురిచేసింది. విపత్కర పరిస్థితుల్లో అందుబాటులో ఉండాలని జిల్లా ఉన్నతాధికారులు సిబ్బందిని పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నా కార్యాలయ సిబ్బంది కార్యాల యం తాళం వేసి ఉండడాన్ని పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఒకరిద్దరు కార్యాలయ సిబ్బంది తాళం తీయక పోయే సరికి కార్యాలయం వెలుపల కూర్చొని ఉండ టం కనిపించింది. ఉన్నతాధికారులు మాత్రం తీర ప్రాంత పర్యటనలో ఉన్నారని తెలుస్తుంది.

వైభవంగా లక్ష దీపోత్సవాలు

ప్రజాశక్తి - నెల్లూరు : వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డి, కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మూడో రోజు కార్తీక మాస లక్ష దీపోత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. ముందుగా విఆర్‌సి మైదానానికి చేరుకున్న టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిగారికి అర్చకులు మంగళవాయిద్యాలు, పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మండపం వద్ద ఉన్న యాగశాలలో విశేష ఛండీయాగం నిర్వహించారు. అనంతరం 501 దంపతులతో కలిసి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వ్రతానికి భక్తులు భారీగా తరలివచ్చారు. దాంతో ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ఈ సందర్భంగా వేదికపై ఏర్పాటు చేసిన వీర వెంకట సత్యనారాయణ స్వామి వారు నాయనానందకరంగా దర్శనం ఇచ్చారు. వేద మంత్రోచ్చారణలతో విఆర్‌సి మైదానం అంతా మార్మోగిపోయింది. అనంతరం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

గిరీష్ గాంధీకి డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి : స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అధ్యాపకుడుగా పనిచేస్తున్న సిద్ధంశెట్టి గిరీష్ గాంధీకి ఎలక్ట్రానిక్స్ ఎండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఇ.సి.ఇ.)విభాగంలో కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (డీమ్‌డ్ యూనివర్సిటీ) నుండి డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా గిరీష్ గాంధీ మాట్లాడుతూ విజయవాడలోని కె.ఎల్. యూనివర్సిటీలో పి.హెచ్.డి. కోర్సులో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. కె.ఎల్. యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ 'ఇ.గోవర్ధిని తనకు గైడ్'గా వ్యవహరించారని తెలిపారు. వారి సహకారంతో డిజైన్ సిములేషన్ మోడలింగ్ ఎండ్ అనాలసిస్ అఫ్ వేరియస్ మెమ్స్ స్విచెస్ ఫార్ 3-14జిహెచ్‌జెడ్ అప్లికేషన్స్ అనే అంశంపై పి.హెచ్.డి. చేసి పట్టాను పొందినట్లు తెలిపారు. గిరీష్ గాంధీ డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆయనను కళాశాల చైర్మన్ డి.విద్యాధర్ రెడ్డి, అకాడమిక్ చైర్మన్ డి.ప్రత్యూష రెడ్డి, ప్రిన్సిపాల్ దత్తాత్రేయ శర్మ, అధ్యాపక బృందం ఘనంగా అభినందించారు.

నేడు 'జెవివి' రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-వరికుంటపాడు : జన విజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణంలో పచ్చ లక్ష్మమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు పచ్చ వెంకయ్య సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆదివారం జెవివి మండల శాఖ ప్రకటనలో పేర్కొన్నారు. నెల్లూరు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో జరిగే ఈ రక్తదాన శిబిరంలో గ్రామంతో పాటు పరిసర గ్రామల రక్తదాతలు పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని మండల శాఖ నాయకులు కోరారు.

9న మెగా లోక్ అదాలత్

ప్రజాశక్తి-కావలి : 9వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్‌అదాలత్ సేవలను కక్షిదారులు వినియోగించు కోవాలని లోక్‌అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి తెలిపారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్‌లో ఇస్తారన్నారు. కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో డిసెంబర్ 9న కావలిలో జరుగు మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ఈ మెగా జాతీయ లోక్ అదాలత్‌లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కోసం ఈ లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకోవాలన్నారు.

పశుపోషకులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు : మిచాంగ్ తుపాన్ కారణంగా వర్షాలు పడుతున్న తరుణంలో పశు పోషకులు జాగ్రత్త వ్యవహరించాలని పెద్దిరెడ్డిపల్లి పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ వి రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు వులకు మంచినీటిని అందుబాటులో ఉంచాలన్నారు. పాకలలో చిత్తడి లేకుండా చూసుకోవాలన్నారు. ఆ ప్రాంగణంలో బ్లీచింగ్ లేదా సున్నం చల్లాలి వేపాకు పొగ వేసుకుంటే దోమలు ఈగలు బెడద లేకుండా చూసుకోవచ్చన్నారు. జిల్లేడు ఆకుల పొగ వేయడం ద్వారా కొంతమేరకు శ్వాస సంబంధిత వ్యాధుల నివారణ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే గిట్టలు పాచిపోకుండా ఐదు శాతం ఫార్మలిన్ లేదా మైలుతత్వం ద్రావణంలో గిట్టను మించిన కొంతమేర నొప్పుల నుండి శాంత్వానం పొందవచ్చన్నారు. గురక వ్యాధి రాకుండా టీకాలు వేయించుకోవాలన్నారు. విపరీతమైన చలిగాల నుంచి రక్షణ ఇవ్వాలన్నారు. శరీర ఉష్ణోగ్రత తగ్గిపోకుండా తగు చర్యలు తీర్పట్టాలన్నారు. నెలలోపు గొర్రె పిల్లలను మరియు మేక పిల్లలను చలిగాలి నుండి రక్షించుటకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అవసరాన్ని బట్టి గొర్రెలకు మేకలకు ముందు జాగ్రత్తగా హెచ్ ఎస్ ఇ టి నేల మురక, పిల్లి ముసర లూటింగ్ టీకాలు వేయించాలన్నారు.

ఎపిలోనూ కాంగ్రెస్ విజయఢంకా ఖాయం

ప్రజాశక్తి-ఉదయగిరి : కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలలాగే ఎపిలోనూ విజయఢంకా మోగడం ఖాయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోము అనిల్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ఘన విజయంపై బస్టాండ్ సెంటర్లో బాణసంచాలు పేల్చి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం – బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అని దశాబ్దాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం అదృష్టంగా ఉందన్నారు. నాటి ఇందిరా గాంధీ నుండి నేడు రాహుల్ గాంధీ వరకు పేదల పక్షపాతిగా నిలిచారని తెలిపారు. అందుకే జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ పట్ల ఎనలేని మక్కువ అని, చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ అంటే అభిమానం అన్నారు. ఆ అభిమానమే ఆ పార్టీలో చేరేందుకు ఆసక్తి రేపిందని ముఖ్యంగా సొంత నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేయాలన్న సంకల్పంతో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో పనిచేసేందుకు సిద్ధమని ఇకపై పూర్తిస్థాయిలో నియోజకవర్గంలో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని దానికి కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాలే ఉదాహరణ అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసుకోవడమే అని అన్నారు. ఆయన నేతృత్వంలో భారతదేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీకి అనాదిగా ఉదయగిరి నియోజకవర్గం కంచుకోటగా నిలుస్తోందన్నారు. ఈ నియోజకవర్గంలో వేలాదిమంది నాయకులు కాంగ్రెస్ పార్టీకి సేవలందించారన్నారు. అలాంటి వారితో కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని వారి ఆశీస్సులు కూడా తనకు కావాలని, తనతో కలిసి పయనిస్తామన్నారు. ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఫోన్ 7607812456 నెంబర్‌తో అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాలయ్య, ఎస్‌సిసెల్ నాయకులు బకీరు హజరతయ్య, యువ నాయకులు ప్రశాంత్, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

జోరు వర్షంలోనూ కాంగ్రెస్ సంబరాలు

ప్రజాశక్తి-కావలి : తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆదివారం కావలి కాంగ్రెస్ ఇన్‌ఛార్జి చింతాల వెంకట్రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కర్ణాటకలో ప్రారంభమైన కాంగ్రెస్ జైత్రయాత్ర నేడు తెలంగాణలో కొనసాగింద న్నారు. రేపు ఎపిలో కూడా కొనసాగడం ఖాయమన్నారు. ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా టౌన్ ప్రెసిడెంట్ అనుమాలుశెట్టి వాసు, బోగోలు మండల ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, దగదర్తి మండల ప్రెసిడెంట్ వెంకట రమణయ్య, అల్లూరు మండల ప్రెసిడెంట్ సాయి కుమార్ రెడ్డి, బ్లాక్ – 2 కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఇ.భాస్కరరావు, కావలి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ప్రేమ్ కుమార్, మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ జి.మానస, డిస్ట్రిక్ట్ బిసిసెల్ నెంబర్ మధు, మైనారిటీ జైహింగీర్, స్టేట్ స్పోక్స్ పర్సన్ ఎల్.సురేష్ బాబు, కావలి ఇన్‌ఛార్జి చింతాల వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : తెలంగాణాలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుపై పాతవూరులోని అక్కమ్మ బావి సెంటర్‌లో రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ అభిమాన సంఘంనేత రామిరెడ్డి క్రిష్ణారెడ్డి నాయకత్వంలో ఆదివారం బాణాసంచా కాల్చిమిఠాయిలు పంచుకున్నారు. బిఆర్ఎస్ నాయకులను మట్టి కరిపిస్తూ, రేవంత్ రెడ్డి అనూహ్య విజయం సాధించడం ఖాయమని భావించిన క్రిష్ణా రెడ్డి శనివారమే హైదరాబాద్ పోయి ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ రైతు నేత వాకా శ్రీనివాసులు రెడ్డి, కాంగ్రెస్ నేతలు సింగమనేని మధు, కుంతూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు

ప్రజాశకి-ఉదయగిరి : మిత్రమండలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనుమూరి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ఘనవిజయంపై సంబరాలు చేసుకున్నారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాణాసంచారాల పేల్చి ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-జలదంకి : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆశీస్సులతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేలమూరి శివశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జలదంకి కాంగ్రెస్ పార్టీ నాయకులు చవల వాసుదేవ రావ్, వల్లంరెడ్డి కౌశిక్‌రెడ్డి, కొండూరు మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. జలదంకి పంచాయతీ కార్యాలయం వద్ద తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆదివారం వెలువడిన ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించినందుకు, కాంగ్రెస్ పార్టీకి నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
I.A.No. 349 / 2021
O.S.No. 959 / 2021
Gandavarapu Janardhana Reddy - Petitioner / Plaintiff
Vs
Nellore Krishna Singh - Respondent / Defendant
Notice to Respondent / Defendant
Nellore Krishna Singh, S/o **Subbu Singh,** resident of 3-297, Kasipet, Venkatagiri Town, SPSR Nellore District.
Presently residing at Door No.27-1-854, Kakumanuvari Street, Behind SBI, Balaji Nagar, Nellore City - 524002.
పై నెంబరున పిటిషనరు / వాది, రెస్పాండెంట్ తాలూకు పిటిషన్ షెడ్యూలు ఆస్థిని అటాచ్‌మెంట్ బిఫోర్ జడ్జిమెంట్‌గా కోరుతూ పై తెలిపిన కోర్టులో ఆర్డర్ 38, రూల్ 5 ఆఫ్ సి.పి.సి. ప్రకారం మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే08-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్., పిటిషనర్ / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 959 / 2021
Gandavarapu Janardhana Reddy - Plaintiff
Vs
Nellore Krishna Singh - Defendant
Notice to Defendant
Nellore Krishna Singh, S/o **Subbu Singh,** resident of 3-297, Kasipet, Venkatagiri Town, SPSR Nellore District.
Presently residing at Door No.27-1-854, Kakumanuvari Street, Behind SBI, Balaji Nagar, Nellore City - 524002.
పై నెంబరున వాది మీ నుండి ప్రామిసరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎన్.శ్రీనివాసులు రెడ్డి, బి.ఎస్‌సి., బి.ఎల్., వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.